
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
20
శనివారం 19 ఆగస్టు 2017



డబుల్ ఇళ్లకు స్థలాలు స్వాధీనం చేయాలి



తహసీల్దార్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాణిక్కరాజ్

- 22న లబ్ధిదారుల ఎంపిక
- అర్హులైన వారికే మంజూరు
- గ్రామ సభల్లో జాబితాలను పరిశీలించాలి
- కలెక్టర్ మాణిక్కరాజ్ ఆదేశం

4

ప్రియదర్శిని

మూసివేత!

- లాక్ అవుట్ దిశగా పీఎస్ఎంఎల్ కంపెనీ?
- 2000 మంది కార్మికుల ఉపాధికి గండం?
- నాలుగేళ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్ ఎగ్గొట్టిన యాజమాన్యం
- మూసేస్తే రోడ్డున పడనున్న కార్మిక కుటుంబాలు
- కంపెనీకి కరెంటు సరఫరాను నిలిపేసిన విద్యుత్ శాఖ
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

5



గేట్లు మూసేసిన ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ పరిశ్రమ

30ఏళ్ల చరిత్ర.. వేలాది మందికి ఉపాధి చూపిన పరిశ్రమ.. ఇప్పుడు మూసివేత దిశగా పయనిస్తోంది. సుమారు రూ.3 కోట్ల బకాయిలను చెల్లించకపోవడంతో ఈనెల 1 నుంచి కరెంటు సరఫరాను విద్యుత్ శాఖ నిలిపేసింది. దీంతో నాటి నుంచి ఉత్పత్తి నిలిచిపోయింది. కంపెనీ లాక్ అవుట్ దిశగా పయనిస్తోందని పలువురు చర్చించుకోవడంతో 2వేల మంది కార్మికుల్లో గుబులు మొదలయింది. ఏళ్ల నుంచి స్పిన్నింగ్ మిల్లునే నమ్ముకున్న తాము బతికేదెట్టా అంటూ ఆందోళనకు గురవుతున్నారు. నాలుగేళ్లుగా పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించలేదని వారు ఆరోపిస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఈ విషయమై అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా కిమ్మనడం లేదు.

అల్లీపూర్‌లో మూతపడిన ఓ పరిశ్రమ (ఇన్‌సెట్‌లో) అద్దెకిస్తామంటూ ఓ పరిశ్రమ గోడపై రాసిన దృశ్యం



అద్దెకు పరిశ్రమలు?

- అల్లీపూర్‌లో జోరుగా దందా
- 1980లో 42 కంపెనీలకు స్థలాల కేటాయింపు
- యజమానుల ఆధ్వర్యంలో నడుస్తున్నవి పదే
- 15 పరిశ్రమలు కిరాయికి...
- మిగిలినవన్నీ మూసివేత
- నివాస ప్రాంతాలుగా వినియోగం?
- భారీ పరిశ్రమల రాకతోనే ఈ పరిస్థితి

5

సీనరేజీ గ్రాంట్‌ను విడుదల చేయించాలి

- జడ్పీ స్థాయీ సంఘ సమావేశంలో సభ్యుల డిమాండ్

2

రుబెల్లా వ్యాక్సిన్‌తో సైడ్ ఎఫెక్ట్స్ లేవ్

- డీఎంహెచ్‌వో మోజీరాం రాథోడ్

4లో

'ఖేడ్' సర్పంచ్ సస్పెన్షన్

- ఇన్‌చార్జిగా ఉప సర్పంచ్‌కు బాధ్యతలు

8

పేకాట రాయుళ్ల అరెస్టు

హుస్నాబాద్‌రూరల్: మండలంలలోఓఒని పోతారం(ఎస్)లో పేకాట ఆడుతున్న ఆరుగురిని శుక్రవారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 2630 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సంజయ్‌కుమార్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు చేసి పెసరు రాములు, నంగునూరి సతీష్, మల్లం సదానందం, పిట్టల అయిలయ్య, మామిడి శేఖర్, మామిడి శ్రీనివాస్‌లను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీనరేజీ గ్రాంట్‌ను విడుదల చేయించాలి

• స్థాయీ సంఘ సమావేశంలో సభ్యుల డిమాండ్

సంగారెడ్డి టౌన్ : జిల్లా పరిషత్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన సీనరేజీ గ్రాంట్‌తోపాటు ట్రాన్స్‌ఫర్ డ్యూటీస్‌ను విడుదల చేయించాలని పలువురు జడ్పీటీసీలు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ రాజమణిమురళీయాదవ్ అధ్యక్షతన గ్రామీణ అభివృద్ధి (రెండో స్థాయీ సంఘ), విద్యా వైద్యం (నాల్గో స్థాయీ సంఘం) సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, ఉపాధిహామీ పథకం, జిల్లా పంచాయతీ విభాగం, యువజన, క్రీడల సంక్షేమం, ఉపాధి కల్పన, ఆర్టీసీ, పీసీబీ, జిల్లా సహకార సంస్థ, గృహనిర్మాణం, విద్యా, వైద్య ఆరోగ్యం, వయోజన విద్య, గ్రంథాలయ శాఖలపై సమీక్షించారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ జిల్లా పరిషత్‌కు సీనరేజీ గ్రాంట్‌తోపాటు ట్రాన్స్‌ఫర్ డ్యూటీస్ విడుదల కాకపోవడంతో స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. గనుల శాఖ ద్వారా ఇచ్చిన అనుమతుల కంటే ఎక్కువగా మొరాన్ని తరలిస్తూ కాంట్రాక్టర్లు అమ్ముకుంటున్నారని దీనిపై విచారణ చేపట్టాలన్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించి అర్హులైన వారికి లాటరీ విధానం ద్వారా ఇళ్లను కేటాయించాలని సూచించారు.శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న పాఠశాలలను గుర్తించి వెంటనే కూల్చి వేయాలని సూచించారు. సీఈవో రవి, జడ్పీటీసీలు రజియోద్దీన్ అహ్మద్, కొత్తపల్లి శారద, పడాల నాగరాణి, బాలగోని రామాగౌడ్, స్వరూప, కిషన్‌రావుపవర్, జడ్పి పర్యవేక్షకుడు ఎం.జమ్లానాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



క్షతగాత్రుడిని అంబులెన్స్ నుంచి బయటకు తీస్తున్న స్థానికులు

బెజ్జంకి: దుబాయ్‌లో మృతి చెందిన వ్యక్తి మృత దేహన్ని ఎయిర్ పోర్టు నుంచి అంబులెన్స్‌లో తీసుకువస్తుండగా మండలంలోని రాజీవ్ రహదారిపై ఆ వాహనం బోల్తాపడింది. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు, క్షత గాత్రులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లపెగడపల్ల మండలం రాములపల్లి గ్రామానికి చెందిన బడుగు రాజయ్య దుబాయ్‌లో మృతి చెందాడు. ఆయన మృతదేహన్ని బంధువులు అయిన లక్ష్మీనారాయణ, రాజేశం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి అంబులెన్సులో స్వగ్రామానికి తీసుకెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారిపై వర్షం పడుతుండటంతో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. వాహనంలో ఉన్న లక్ష్మీనారాయణకు చేయి విరుగగా రాజేశంకు డ్రైవర్ రమేశ్‌లకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ప్రైవేటు వాహనంలో ఆస్పత్రికి తరలించారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో వర్షం కారణంగా వాహనాలు అదుపు తప్పి అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

హత్నూర: మగతనం లేదని భార్య అవమానించడంతో మనస్తాపానికి గురైన భర్త ఇంట్లో ఉరేసుకున్న సంఘటన మండలంలోని దౌల్తాబాద్‌లో గురువారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఆ గ్రామానికి చెందిన బొల్లారం రాము (25)కు చిట్కూల్ గ్రామానికి చెందిన లావణ్యతో మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. కొద్ది రోజుల క్రితం లావణ్య తన పుట్టింటికి వెళ్లిపోవడంతో భర్త రాము ఇటీవల తీసుకురావడానికి వెళ్లాడు. అయి నప్పటికీ ఆమె అత్తగారింటికి రావడానికి నిరాకరించి అక్కడే ఉండి పోయింది. దీంతో ఈనెల 17న గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా, వారందరి ముందు నా భర్తకు మగతనం లేన్నందున నేను సంసారం చేయనని చెప్పడంతో మనస్తాపానికి గురైన రాము గురువారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున అది గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్‌ఐ రాజేష్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



రాము మృతదేహం

బొంతపల్లి, గుమ్మడిదల ఆలయాల్లో పూజలు



వీరభద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న గిద్దె రాజు దంపతులు

గుమ్మడిదల: శ్రావణమాసంలో చివరి శుక్రవారం కావడంతో మండల పరిధిలోని బొంతపల్లి, గుమ్మడిదల దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొన్ని రోజులుగా దేవాలయాల్లో శ్రావణమాసం సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, శ్రావణమాస ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. గత నెల నుంచి శ్రావణమాస ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్నాయి. బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో భద్రకాళీ అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. శ్రావణ శుక్రవారం కావడంతో వీరభద్రస్వామి, ప్రభులింగేశ్వరస్వామి ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రస్వామి దేవాలయంలో బీజేపీ కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు దంపతులు అభిషేకం, కుంకుమార్చనలు చేశారు. గుమ్మడిదలలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలు పెద్ద సంఖ్యలో పుష్పార్చన, కుంకుమార్చనలు నిర్వహించారు.

బ్యాంక్ మేనేజర్‌ను దూషించినందుకు ఐదుగురిపై కేసు నమోదు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డిలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్‌పై దురుసుగా ప్రవర్తిస్తూ, బూతు మాటలతో దూషించినందుకు శుక్రవారం ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన అన్వర్‌హుస్సేన్, ఎజాజ్‌అలీ, ఇలియాస్, షకీల్, తాజోద్దీన్ అనే వ్యక్తులు పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ వికాస్‌రంజన్ మహాలిపై లోను విషయంలో బూతు మాటలు తిడుతూ విధులను అటంక పర్చడమే కాకుండా దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

'పేదలందరు ఆనందంగా ఉండాలన్నదే 'పులిగిల్లా' లక్ష్యం'

గుమ్మడిదల: పేద కుటుంబంలో ఉన్న వారందరూ ఆనందంగా ఉండాలన్న సంకల్పంతో పులిగిల్లా ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయ కార్యక్రమాలు చేపట్టి వారికి అండగా నిలుస్తున్నట్లు పులిగిల్లా ఫౌండేషన్ చైర్మన్ ప్రకాశంచారి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నల్లవల్లి, మంబాపూర్ గ్రామాల్లో పులిగిల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టారు. నల్లవల్లి గ్రామానికి చెందిన లక్ష్మి,బాలయ్య కుమారుడి వివాహానికి, మంబాపూర్ గ్రామానికి చెందిన బాలమణి, రాజు దంపతుల కూతురు వివాహానికి పుస్తె, మట్టెలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిగిల్లా లక్ష్మి, సాయిభరత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలే పర్యావరణానికి జీవనాధారం

● ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



మొక్కను నాటి నీరు పోస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి రూరల్ : మొక్కలే పర్యావరణానకి జీవనాధామని, మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని పరిరక్షించాలని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సంగారెడ్డిలోని రాజంపేట పోలీస్ క్వార్టర్స్‌లో శుక్రవారం ఎస్పీ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభించిన హరిత హారం కార్యక్రమంలో భాగంగా తమ బాధ్యతగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నారని వెల్లడించారు. ఇప్పటి వరకు జిల్లాలో 62,501 మొక్కలు నాటామన్నారు. వర్షాకాలం పూర్తయ్యే వరకు సాధ్యమైనన్ని మొక్కలు నాటి తమ లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. మొక్కల పెంపకంతోనే కాలుష్యాన్ని పారద్రోలగల్గుతామని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల స్థలాన్ని స్వాధీనం చేయండి

● తహసీల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

సంగారెడ్డి రూరల్ : జిల్లాలో రెండు విడతలుగా మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ వెంకటేశ్వర్లుకు స్వాధీనం చేయాలని తహసీల్దార్లను జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా అధికారులు, తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి విడతలో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు లబ్ధిదారులకు అవసరమైన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఇళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈ నెల 22న అన్ని గ్రామాల్లో లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలని, గ్రామ సభ నిర్వహిస్తున్నట్టు ముందుగానే టాంటాం వేయించాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు వచ్చే అన్ని దరఖాస్తులు తీసుకుని వాటిలో అర్హులైన వారిని మంజూరు చేయాలని అదేశించారు. మంజూరైన జాబితాను గ్రామ సభల్లో పరిశీలించాలని సూచించారు. రెండో విడతలో మంజూరైన ఇళ్లపై ఈ నెల 31వ తేదీ లోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో స్థలం అందుబాటులో లేని విషయాన్ని శాసన సభ్యుల దృష్టికి తీసుకెళ్లి మరో గ్రామానికి మార్చేలా లేదా ఎవరైనా అదే గ్రామంలో దాతలు స్థలాన్ని ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ సరఫరా స్థాయి 5 ఎంవీఏకు పెంచాం

● విద్యుత్ శాఖ ఎంఐజీ సబ్ స్టేషన్ ఏఈ వీరేశం

రామచంద్రాపురం: ఎంఐజీ సబ్ డివిజనల్ లో విద్యుత్ సరఫరా స్థాయిని 3.15 నుంచి 5 మెగా ఓల్ట్ యాంప్(ఎంవీఏ)గా పెంచుతున్నామని సబ్‌స్టేషన్ ఏఈ వీరేశం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం రూ. 40 లక్షలు వెచ్చించామన్నారు. శనివారం పెంచిన ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ పనులను చేపడుతున్నామన్నారు. సబ్‌స్టేషన్‌లో పనుల కారణంగా ఎంఐజీ ఫేజ్-1, ఫేజ్-2తో పాటు తెల్లాపూర్ గ్రామంలో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఎంవీఏ పెంపుతో విద్యుత్ సరఫరాలో వేగం పెరుగుతుందన్నారు. కాలనీలకు సరిపడ నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. అలాగే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు ప్రత్యామ్నంగా రామచంద్రాపురం నుంచి లైన్‌ను వినియోగించుకునే వారమని తెలిపారు. ప్రస్తుతం రామచంద్రాపురం లైన్‌తో పాటు మరో విద్యుత్ లైన్‌కూడ అత్యవసర సమయంలో వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులుండని ఏఈ స్పష్టం చేశారు

28న మెడికల్ కళాశాల ఏర్పాటుకు శాంతి ర్యాలీ

● ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమం
● గ్రామ గ్రామానికి జేఏసీ విస్తరణ
● టీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న టీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్

సంగారెడ్డి అర్బన్ : జిల్లా కేంద్ర ఆస్పత్రికి అనుబంధంగా సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ 28న శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు టీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్ తెలిపారు. సంగారెడ్డిలోని ఐబీలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న సంగారెడ్డి ఐబీ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతిర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు కోసం ప్రజా సంఘాలు, అఖిల పక్షం సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. అంతే కాకుండా ప్రజా సమస్యలపై అన్ని ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమం చేయనున్నామన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం కోసం మానవీయ కోణంతో, ఎంపీ, ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. జిల్లాలోని గ్రామ గ్రామానికి జేఏసీని విస్తరించనున్నామని, స్వచ్ఛందంగా ఎవరు వచ్చినా కమిటీలో చోటు కల్పిస్తామన్నారు. ఇటీవల జిల్లాలో కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. సింగూర్ కుడి కాలువను విస్తరించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగూర్ కుడికాలువను విస్తరించి కొండాపూర్, జిన్నారం ప్రాంత ప్రజలకు నీరందంచాలని కోరారు.

బోరంచ లిఫ్ట్ ద్వారా నారాయణఖేడ్ ప్రాంత ప్రజలకు నీరివ్వాలని డిమాండ్ చేశారు. సింగూరు జలాలు హైదరాబాద్‌కు తరలించకుండా జిల్లా ప్రజల తాగుసాగు నీరందించాలని ఆయన కోరారు. జహీరాబాద్ నిమ్జ్ బాధితులకు 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను సెప్టెంబర్ మాసంలో ప్రజా ఉద్యమంగా మార్చి ఉద్యమించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కోర్డినేటర్ పల్పనూరి శేఖర్, కోకన్వీనర్లు లక్ష్మయ్య, నాగరాజు దుర్గయ్య, కల్యాణ్, పవన్, అనిల్, పోచయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయకుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

● నూతన డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపండి
● జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కమిషనర్ హరి చందన



కమిషనర్ హరిచందనను సన్మానిస్తున్న కార్పొరేటర్లు

రామచంద్రాపురం: నాణ్యతతో కూడిన మౌలిక వసతులను అధికారులు కల్పించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) వెస్ట్ జోన్ కమిషనర్ హరిచందన సూచించారు. శుక్రవారం భారతీనగర్, రామచంద్రాపురం డివిజన్లలో జడ్‌సీ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అన్నమయ్య ఎన్‌క్లేవ్, ఎంఐంజీ కాలనీల వద్ద డ్రైనేజీ నీరు రోడ్డు పక్క నుంచి పారడంపై జడ్‌సీ ఆరా తీశారు. స్థానిక కాలనీల సొసైటీ సభ్యులు మురుగునీటి శుద్ధీకరణ వ్యవస్థ (ఎస్‌టీపీ) ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న ఎంఎంటీఎస్ రైల్వే లైన్ వద్ద ఉన్న పాత డ్రైనేజీ పైపులైన్‌ను తొలగించి, నూతన పైపులైన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణానికి అయ్యే వ్యయంపై నివేదికలు అందించాలన్నారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీని సమస్య శాశ్వత పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలు పంపాలన్నారు. సంగారెడ్డి జిల్లా ముఖద్వారమైన లింగంపల్లి వద్ద వేసిన బ్లాక్ టాప్ రోడ్డు తరుచూ శిథిలమవ్వడంతో ఇక్కడ సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం భారతీనగర్, రామచంద్రాపురం కార్పొరేటర్లు జడ్‌సీని సన్మానించారు. ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యలను జడ్‌సీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే నిధులు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో మల్టీలెవల్ ఫంక్షన్ హాల్స్, పార్కుల అభివృద్ధి చేపట్టాలని కార్పొరేటర్లు కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు వి.ఆదర్శరెడ్డి, ఈఈ మోహన్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్‌సింగ్, డిప్యూటీ కమిషనర్ బోజ్యరాజు, ఏఈ కృష్ణవేణి పాల్గొన్నారు.

రుబెల్లా వ్యాక్సిన్లతో సైడ్ ఎఫెక్ట్స్ లేవు

● సాఫీగా సాగుతున్న వ్యాక్సినేషన్
● జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మోజీరాం రాథోడ్



విద్యార్థినికి టీకా వేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ మోజీరాం రాథోడ్

జోగిపేట: పిల్లల్లో తట్టు, రుబెల్లా నివారణ కోసం వేస్తున్న వ్యాక్సిన్లతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మోజీరాం రాథోడ్ అన్నారు. శుక్రవారం ఆయన, జోగిపేట పట్టణంలో కొనసాగుతున్న మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా, డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో వ్యాక్సినేషన్ల కార్యక్రమం సాఫీగా, సజావుగా సాగుతోందన్నారు. పిల్లల సంఖ్యకు అనుగుణంగా సమృద్ధి టీకాలు అందుబాటులో ఉన్నాయని, తక్కువ పడే అవకాశమే లేదన్నారు. 9 నెలల వయస్సునుంచి 15 ఏళ్ల వయస్సున్న ప్రతి పాలుడు, బాలికలకు ఈటీకాలు తప్పనిసరిగా వేయించాలని ఆయన పిల్లల తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు. మూడు పాఠశాలల్లో తనిఖీకాగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మోజీరాం రాథోడ్, శుక్రవారం అందోలు మండలంలోని మూడు పాఠశాలల్లో కొనసాగుతున్న వ్యాక్సినేషన్ల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మొదటగా అందోలులోని ప్రాథమిక పాఠశాలలో టీకాలు వేయడాన్ని తనిఖీ చేసిన ఆయన ఆ తర్వాత, జోగిపేట పట్టణంలోని డాన్‌బాస్కో పాఠశాలతో పాటు బాలికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న వ్యాక్సినేషన్ల కార్యక్రమాన్ని తనిఖీ చేసి స్వయంగా తానే కొందరు విద్యార్థులకు టీకా వేశారు.ఈ కార్యక్రమంలో, మాజీ క్లస్టర్ అధికారి మహేందర్ రెడ్డి, తాలెల్మ వైద్యాధికారి డాక్టర్ నృపేన్ చక్రవర్తి, హెచ్‌ఈవో విజయ్, బాలికోన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు రాధాబాయి పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి'



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న గాయత్రీదేవి

ఝరాసంగం: ప్రతి ఒక్కరు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి గాయత్రిదేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామంలో చిన్నారులకు స్థానిక వైద్యాధికారులు వేస్తున్న వ్యాక్సిన్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9నెలల నుంచి 15సంవత్సరాల పిల్లలకు ఈ వ్యాక్సిన్‌ను వేయాలన్నారు. సెప్టెంబర్ 25 వరకు ఈ కార్యక్రమాన్ని గ్రామాలలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల పిల్లలకు రోగాలు రావన్నారు. పిల్లలకు తూచతప్పకుండా వ్యాక్సిన్ వేయాలన్నారు.

'ప్రియదర్శిని' మూసివేత?

లాక్ అవుట్ దిశగా పీఎస్ఎంఎల్ కంపెనీ?

2వేల మంది కార్మికులకు ఉపాధి గండం?

నాలుగేళ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్‌లను ఎగ్గొట్టిన యాజమాన్యం

రోడ్డున పడిన కార్మిక కుటుంబాలు

కిమ్మనని అధికారులు, ప్రజా ప్రతినిధులు



ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ బోర్డు

సదాశివపేట/రూరల్: 30 ఏళ్లుగా సదాశివపేట ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి కల్పించిన ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ పరిశ్రమలో ఆకస్మాత్తుగా పనులు నిలిచిపోవడం కార్మికులను ఆందోళనకు గురిచేస్తోంది. పరిశ్రమ యాజమాన్యం ఎలాంటి ప్రకటన చేయకున్నా... మూసివేత దిశగా అడుగులేస్తున్నట్టు తెలుసుకుని గుండెలు బాదుకుంటున్నారు. నాలుగేళ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్‌ను కూడా ఎగ్గొట్టినట్టు ఆరోపణలున్నాయి. ఈ పరిశ్రమలోనే రాజకీయ ఓనమాలు... దిద్దిన ఎందరో నాయకులు నేడు ఉన్నతమైన స్థానంలో ఉన్నా, పరిశ్రమ విషయమై నోరు మెదపడం లేదు. కార్మికులకు న్యాయం చేయాల్సిన వారు మోహం చాటేస్తుండడం పలు అనుమానాలకు తావిస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. పెరిగిన ధరల భూములే పరిశ్రమ మూసివేత కారణమనే చర్చ ఇప్పుడు కార్మికులను ఆందోళనకు గురి చేస్తోంది.

వెలుగు వెలిగిన పరిశ్రమ

సదాశివపేట పట్టణ పరిధిలో 1983లో ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ (పత్తి పరిశ్రమ) ఏర్పాటైంది. దశాబ్దాలుగా ఓ వెలుగు వెలిగింది. అయితే నాలుగేళ్లుగా పరిశ్రమలో మాత్రం యాజమాన్యం ఉత్పత్తిని క్రమంగా తగ్గిస్తోంది. దీంతో కార్మికులకు కష్టాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖకు సుమారు రూ.3 కోట్ల బకాయిలను కంపెనీ చెల్లించలేదు. దీంతో ఈ నెల 1వ తేదీ నుంచి కంపెనీకి సరఫరాను ఆ శాఖ నిలిపేసింది.

2వేల మంది కార్మికులకు ఉపాధి గండం?

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎంతో పేరు పొందిన ఈ పరిశ్రమలో సుమారు 2వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. వారిలో 400 మంది శాశ్వత కార్మికులు, 1600మంది కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వారే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వందలాది మంది కార్మికులు 30ఏళ్లుగా ఇక్కడే పని చేస్తూ సదాశివపేట పరిసర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఇప్పుడు కంపెనీ మూసివేత దిశగా పయనిస్తుండడంతో వారంతా ఆందోళనకు గురవుతున్నారు. తమ కుటుంబాలను పోషించేదెలా? అంటూ విలపిస్తున్నారు.

నాలుగేళ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్ ఎగవేత?

నాలుగేళ్లుగా పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు పలు అలవెన్స్‌లను చెల్లించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2014 నుంచి పీఎఫ్ డబ్బును దారిమళ్లించి స్వప్రయోజనానికి వాడుకున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంలో పెద్ద సంఖ్యలో కార్మికులు వివిధ స్థాయిల్లో న్యాయ పోరాటం చేసున్నట్టు సమాచారం. కొందరు కార్మికులు ఏకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలక శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులను కలిసి తమకు న్యాయం చేయాలని కోరినట్టు సమాచారం.


కిమ్మనని కార్మిక శాఖ, ప్రజా ప్రతినిధులు!

కార్మిక చట్టాలను తులనాడి... పరిశ్రమ యాజమాన్యం కోట్లాది రూపాయల కార్మికుల సొమ్మును చెల్లించికపోయినా కార్మిక సంక్షేమ శాఖ, ప్రజా ప్రతినిధులు కిమ్మనకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దశాబ్దాల కాలంగా ఎన్నో రాజకీయ పార్టీలకు ఈ పరిశ్రమ యాజమాన్యం కల్పతరువుగా ఉండేది. కొన్నేళ్లుగా సదరు పరిశ్రమ యాజమాన్యం నష్టాలను సాకుగా చూపుతూ, ఉత్పత్తిని తగ్గిస్తూ కార్మికులను ఉపాధికి దూరం చేసింది. అయినా ఏ పార్టీ గానీ, నాయకులుగానీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు కార్మికులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

చట్టాలకేం... బోలెడు ఉన్నాయ్

కార్మికుల సంక్షేమం వెల్లివిరిసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు చాలా ఉన్నాయి. పారిశ్రామిక వివాదాల చట్టం 1947, కార్మిక సంఘాల చట్టం 1926, వేతనాల చెల్లింపు చట్టం 1936, కనీస వేతనాల చట్టం 1948, సమాన ప్రతిఫల చట్టం, బోనస్ చెల్లింపు చట్టం 1965, గ్రాట్యూటీ చెల్లింపు చట్టం 1972, ఫ్యాక్టరీల చట్టం 1948, ఉద్యోగ నష్టపరిహార చట్టం, ఈఎస్ఐ చట్టం 1948, కార్మిక భవిష్యనిధి చట్టం 1952, ప్రసూతి ప్రయోజనాల చట్టం 1961, బాలకార్మిక నిషేధ చట్టం 1986, కాంట్రాక్టు కార్మిక చట్టం 1970 ఎన్నో ఉన్నా అవి పూర్తి స్థాయిలో కార్మికులకు దోహదం చేస్తున్నాయా? అంటే ఆ సంగతి సంబంధిత కార్మిక శాఖ ఉన్నతాధికారులకే తెలియాలి. కానీ తమ బతుకులను మాత్రం ఆ చట్టాలు మార్చడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాలు తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

అప్పులు భారమయ్యాయి



26ఏళ్లుగా ఇదే కంపెనీలో పనిచేస్తున్నాను. ఇన్నాళ్లు జీతంతో కుటుంబం గడిచేది. కంపెనీ మూత పడుతున్నట్టు తెలిసింది. కుటుంబ పోషణ, పిల్లల చదువులకు, వైద్యానికి మొత్తంలో అప్పులు చేశా. వాటిని ఎలా తీర్చాలో...

-పర్మినెంట్ కార్మికురాలు అనసూయ, కోనాపూర్

నాకు ఎలాంటి నోటీసు రాలేదు



18ఏళ్లుగా పరిశ్రమలో పనిచేస్తున్నా. ఆకస్మాత్తుగా పనులు నిలిపేశారు. పనిలేకపోవడంతో కుటుంబ పోషణ భారమైంది. మూసివేతపై ఇప్పటివరకు పరిశ్రమ నుంచి నాకు ఎలాంటి నోటీసు అందలేదు.

-వీరశెట్టి, పర్మినెంట్ కార్మికుడు, చేవెళ్ల

వయసైపోయింది



28 ఏళ్లుగా పరిశ్రమలో పనిచేస్తున్నాను. కుటుంబంతో సహా ఇక్కడే స్థిరపడ్డాను. ఇప్పుడు కంపెనీలో పనిలేకుండా పోయింది. వేరే పని చేయడం రాదు. గత్యంతరం లేక వెళ్దామనుకున్నా వయోభారం అడ్డుపడుతున్నది.

-క్రిష్ణమూర్తి, పర్మినెంట్ కార్మికుడు, విజయవాడ

కిరాయిలు ఇబ్బందిగా మారాయి



22 ఏళ్లుగా ఈ పరిశ్రమలోనే పనిచేస్తున్నాను. నెలకు వచ్చే రూ.6500తో అష్టకష్టాలతో బతుకు బండిని లాగుతున్నాను. పరిశ్రమ మూసేయడంతో మరింత భారమయింది. కనీసం ఇంటి అద్దెను ఇవ్వడం కష్టంగా మారింది.

-పుష్పలత, పర్మినెంట్ కార్మికురాలు, మోర్గే

గీత వృత్తిని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది

- **సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి**
- **టీడీపీ జడ్పీ ఫ్లోర్‌లీడర్ శ్రీకాంత్‌గౌడ్**

సంగారెడ్డి టౌన్: తెలంగాణ ఉద్యమ పోరాటంలో భాగస్వాములైన గౌడ, గీత కార్మికుల వృత్తిని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని టీడీపీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గడీల శ్రీకాంత్‌గౌడ్ ఆరోపించారు. సంగారెడ్డిలోని జిల్లా పరిషత్‌లో శుక్రవారం నిర్వహించిన సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంత్యుత్సవాల్లో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ కుటుంబంలో భాగస్వాములైన గౌడ, గీతవృత్తిదారులపై ప్రభుత్వం చిన్నచూపు తగదన్నారు. ఇతర కుల వృత్తులను ఇబ్బందులకు గురి చేస్తూ, గీత కార్మిక వృత్తిని నిర్మూలించే దిశలో ప్రభుత్వం అడుగులేస్తోందని ఆయన ఆరోపించారు. కల్తీకల్లు పేరుతో ఎక్సైజ్ దాడులు చేయిస్తూ గీత కార్మికులను వేధించడం సరైనది కాదని హెచ్చరించారు. ప్రభుత్వ పరంగా చేతివృత్తులకు చేయూతనిస్తూ ప్రోత్సహించాలని శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. బహుజనుల బాగు కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు. బహుజనుల విముక్తికి రజాకార్ల అరాచకాలపై తెలంగాణ బడుగు, బలహీనవర్గాలను పాపన్న బంధ విముక్తులను చేశారని గుర్తుచేశారు. సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసి, ఆయన జయంత్యుత్సవాలను అధికారికంగా నిర్వహించాలని శ్రీకాంత్‌గౌడ్ డిమాండ్ చేశారు. సమావేశంలో గౌడ, గీత వృత్తిదారులు గణేష్‌గౌడ్, దశరథ్, ధన్‌రాజ పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న శ్రీకాంత్‌గౌడ్


భూమిని తీసుకుని వృథాగా వదిలేసిన దృశ్యం

అద్దెకు పరిశ్రమలు?

- **అల్లీపూర్‌లో జోరుగా దందా**
- **1980లో 42 కంపెనీలకు స్థలాల కేటాయింపు**
- **యజమానుల ఆధ్వర్యంలో నడుస్తున్నవి పదే**
- **15 పరిశ్రమలు కిరాయికి...** • **మిగిలినవన్నీ మూసివేత**
- **నివాస ప్రాంతాలుగా వినియోగం?**

జహీరాబాద్: చిన్నతరహా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో 1980లో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జహీరాబాద్ మండలంలోని అల్లీపూర్ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 58లో 42 పరిశ్రమలకు 24.13 ఎకరాల భూమిని అప్పట్లో ప్రభుత్వం కేటాయించింది. చదరపు మీటరు భూమిని రూ.620 నుంచి రూ.10,805 చొప్పున ఔత్సాహికులు కోరినంత స్థలాలను ఇచ్చింది. పరిశ్రమల రాకతో అప్పట్లో సుమారు 3వేల మందికి ఉపాధి లభించేది. అయితే క్రమంగా అవి మూతపడ్డాయి. మరి కొన్ని కిరాయిలో నడుస్తున్నాయి. వాటిలో మరో 17 పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రస్తుతం 25 పరిశ్రమలే కొనసాగుతున్నాయి. వాటిలో 15 అద్దె ప్రాతిపదికన నడుస్తున్నాయి. ఒక్కో కర్మాగారాన్ని సుమారు నెలకు రూ.25-50వేల వరకు అద్దె వస్తున్నట్టు తెలిసింది.

పరిశ్రమల కన్నా నివాసాలే అధికం

స్థానికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన చిన్నతరహా పరిశ్రమల ప్రాంతంలో పెద్ద పెద్ద భవంతులు వెలిశాయి. వాటిని నివాసాల కోసం అద్దెల రూపేనా ఇస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. పరిశ్రమలను ఏర్పాటు చేసిన కొందరు... వాటిని అద్దెకు ఇవ్వగా మరికొందరు ఆర్థిక సమస్యలతో మూసేశారు. పారిశ్రామిక ప్రాంతంలోని భూమిని పరిశ్రమల పేరిట తీసుకుని ఇతర కార్యకలాపాలు చేపట్టడమే కాకుండా పక్కనున్న భూములను కబ్జాలు చేసినట్టు ఆరోపణలున్నాయి.

భారీ పరిశ్రమలతో దెబ్బ

జహీరాబాద్ ప్రాంతంలో భారీ తరహా పరిశ్రమలు రాకతో చిన్న తరహా పరిశ్రమల మనుగడ కష్టమయింది. పెద్ద పరిశ్రమల్లో ఆధునిక యంత్రాలు, అధిక వేతనాలు ఇవ్వడం తదితర కారణాలతో చిన్న తరహా పరిశ్రమలపై ప్రభావం చూపింది. దీంతో వాటి నిర్వాహకులు చేసిన అప్పులు తీర్చలేక, ఉత్పత్తులకు మార్కెట్ లేక.. మూసేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే కొన్ని చిన్న పరిశ్రమలు విడి భాగాలను తయారు చేసి మహీంద్రా వంటి కర్మాగారాలకు సరఫరా చేస్తున్నాయి. దీంతో అవి మనగలుగుతున్నాయి.

ఆర్థికంగా ప్రభుత్వం చేయూతనివ్వాలి



అల్లీపూర్‌లో ఏర్పాటు చేసిన చిన్నతరహా పరిశ్రమల్లో ఎక్కువగా ఆటోమొబైల్ పరికరాలు తయారవుతున్నాయి. వాటిని మహీంద్రా కర్మాగారానికే సరఫరా చేస్తున్నాం. ఆ కంపెనీ సహకారం బాగుంది. లేదంటే ఉన్న కొన్ని పరిశ్రమలకు కూడా మూతపడేవి. కొందరు చిన్నతరహా పరిశ్రమల నిర్వాహకులు బ్యాంకులు, ప్రైవేట్‌ల్లో అప్పులుచేసి తీర్చలేక అనివార్య కారణాలతో మూసేశారు. వాటిని తిరిగి తెరిచేందుకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం కూడా చేయూతనిస్తే బాగుంటుంది.

-వసీం, అల్లీపూర్ చిన్నతరహా పరిశ్రమల చైర్మన్

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

పరిశ్రమలను అద్దెకివ్వడం, ఇతర కార్యకలాపాలకు వినియోగిస్తే చర్యలు తప్పవు. ఒప్పందం ప్రకారం కేటాయించిన భూముల్లో పరిశ్రమలనే కొనసాగించాలి. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో ఇవ్వాల్సి వస్తే తమ దృష్టికి తీసుకురావాలి. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పారిశ్రామిక ప్రాంతలో సుమారు 7ఎకరాల భూమి కబ్జాకు గురైంది. స్థానిక పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

- మహేష్, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ అధికారి

సినిమాలు

పటాన్‌చెరు
ఎస్‌ఎస్‌వీ — జయ జానకి నాయక
రుక్మిణి — లై

రామచంద్రాపురం
సంగీత — జయ జానకి నాయక
జ్యోతి — ఫిదా

సదాశివపేట
జ్యోతి — లై
మహేశ్వరి — జయ జానకి నాయక

బొల్లారం
జ్యోతి — లై

సంగారెడ్డి
నటరాజ్ — జయ జానకి నాయక
రుక్మిణి — ఫిదా
సితార — లై

జోగిపేట
శ్రీవెంకటేశ్వర — జయ జానకి నాయక

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

హత్నూర: తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు దౌల్తాబాద్‌లోని బీఎం గార్డెన్స్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వాయి పాపన్న చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షుడు నక్కనాగరాజు గౌడ్ పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కాసాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నక్కనాగరాజుగౌడ్ మాట్లాడుతూ బడుగు వర్గాల ఆశాజ్యోతి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీరేశంగౌడ్, కోశాధికారి దుర్గాప్రసాద్‌గౌడ్, రాష్ట్ర సలహాదారుడు పూసల లింగాగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, నాయకులు స్వామిగౌడ్, రంగాగౌడ్, కిషన్‌గౌడ్, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

వట్‌పల్లిలో

వట్‌పల్లి: మండలంలో సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి వేడుకలను గౌడ్ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ అనాటి కాలంలోనే బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడి నైజం ప్రభుత్వం మీద పోరాటం చేసిన యోధుడు పాపన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ్ సంఘం కార్యదర్శి ప్రతాప్‌లింగాగౌత్, ఎఎంసీ వైస్ చైర్మన్ అశోక్‌గౌడ్, జగన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహాగౌడ్,శంకర్‌గౌడ్, మహేందర్ గౌడ్, రజినీకాంత్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, గిరిగౌడ్, మాణిక్ గౌడ్, సాయి ఈశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.



పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజుగౌడ్

'పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి'

హత్నూర: పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హత్నూర ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావే శంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వ చ్చినప్పటి నుంచి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిని దశల వారీగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీటి నిల్వ కోసం హత్నూర మండలానికి 40 ఓవర్ హెడ్ ట్యాంకులు మంజూర య్యాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నర్సాపూర్ నియోజక వర్గ పర్యటనకు వచ్చినప్పుడు ఎంపీటీసీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని మదన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీరుడి మల్లమ్మ, ఎంపీడీవో ప్రమీలనాయక్, డిప్యూటీ తహసీల్దార్ బాల్‌రాజ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'భూ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం'

హత్నూర: భూ సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు సభ్యులు మండల సర్వసభ్య సమావేశంలో లేవనెత్తారు. శుక్రవారం హత్నూర ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ నీరుడి మల్లమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశ ప్రారంభంలో డిప్యూటీ తహసీల్దార్ బాల్‌రాజ్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా చేపడుతున్న పలు కార్యక్రమాల వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ లింగాగౌడ్‌కు సన్మానం

వట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శి ప్రతాప్ లింగాగౌడ్‌ను శుక్రవారం వట్‌పల్లి గౌడ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌లింగాగౌడ్ మాట్లాడుతూ ప్రతి గీతా కార్మికుడు రాత్రి పగలు కష్టపడి పని చేస్తారన్నారు. ఏదైన ప్రమాదం జరిగిన ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా చూస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నలకు రూ.5లక్షల ఏక్స్‌గ్రేషియా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు అశోక్‌గౌడ్, నర్సింహాగౌడ్, సుధాకర్‌గౌడ్, జగన్‌గౌడ్, సాయిఈశ్వర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

'క్విట్ ఇండియా' స్మరణగా 'మెప్మా' ర్యాలీ

జోగిపేట: నాడు బ్రిటిష్ వారిని పారదోలేందుకు చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం జరిగి వందేళ్ళయిన సందర్భాన్ని పురస్కరించుకుని, జోగిపేటలో మెప్మా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన (డీఏవై) జిల్లా సహాయ కో ఆర్డినేటర్ మాధవి, మెప్మా, కమ్యూనిటీ ఆర్గనైజర్ భిక్షపతి ఆధ్వర్యంలో నగర పంచాయతీ పరిధిలోని గ్రామైక్య సంఘాల సభ్యురాళ్ళు స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుంచి పట్టణంలోని జోగినాథ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెప్మా సమావేశ మందిరంలో దీనదయాళ్ యోజనపై అవగాహన సదస్సును నిర్వహించారు.

పుల్కల్ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా ఇమామ్

పుల్‌కల్: ఎన్‌ఎస్‌యూఐ పుల్కల్ మండల శాఖ అధ్యక్షుడుగా మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెంది న ఎండీ ఇమామ్ నియామకమయ్యారు. శుక్రవారం ఎన్‌ఎస్‌యూఐ అందోలు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షు డు జీషాన్, జిల్లా ఉపాధ్యక్షుడు కే.నాగరాజు నియామకపు పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్‌రాజనర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డికి ఇమామ్ కృతజ్ఞతలు తెలిపారు.

'డ్రైవర్ కమ్ ఓనర్'కు మిశ్రమ స్పందన

సంగారెడ్డి అర్బన్: డ్రైవర్ ఎంపవర్మెంట్ కార్యక్రమం కింద హైదరాబాద్‌లోని ఉబర్ సంస్థ సహకారంతో జీవనోపాధి పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఇంటర్వ్యూలు శుక్రవారం సంగారెడ్డిలోని జిల్లా మహిళ సమైక్యభవన్‌లో నిర్వహించారు. ఇందులో భాగంగా బీసీ, మైనార్టీ అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని మారుతి డ్రైవింగ్ స్కూలులో ఐదు రోజులు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ఈనెల 19న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ తెలిపారు.

'రోహిత్ మృతికి కేంద్ర మంత్రులే కారణం'

సంగారెడ్డి రూరల్: హెచ్‌సీయూలో రోహిత్ మృతికి కేంద్ర మంత్రులు దత్తాత్రేయ, స్మృతి ఇరాని, వీసి అప్పారావులే కారణమని, రూపన్‌వాలా కమిటి తప్పుడు నివేదిక సమర్పించిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రమేష్ ఆరోపించారు. సంగారెడ్డిలో శుక్రవారం కేంద్ర మంత్రుల దిష్టిబొమ్మను ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు దహనం చేశారు.

పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం

• ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని తీసుకొచ్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరులో వంద పడకల ఆసుపత్రిలో క్యాంటిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. హైరిస్క్ సెంటర్ ఏర్పాటుతో ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పులు తగ్గాయన్నారు. స్వచ్ఛందంగా కాన్పులు చేసుకునేందుకు హైరిస్క్ సెంటర్‌కు తరలివస్తున్నారన్నారు. ఖర్చుకు వెనకాడకుండా ఆధునిక వైద్య చికిత్సలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బసవేశ్వర్, విజయ్, కంకరశ్రీవాస్, షకీల్, పోచారం కిష్టయ్య, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

'విమోచనం' సోయి మరిచిన కేసీఆర్

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గౌడ్

జోగిపేట: గెలవక ముందు కాంగ్రెస్‌ను దెప్పిపొడిచిన కేసీఆర్, తీరా గెలిచాక తాను కూడా ఆ తాను ముక్కే అన్న చందంగా, తెలంగాణ విమోచన దినం సోయి మరచి పోయారని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విమోచన దినోత్సవ నిర్వహణను మరిచిపోయిన కేసీఆర్ ఇప్పటికైనా కళ్ళు తెరిచి, సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలని, ప్రభుత్వమే విమోచన దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పార్టీ తరపున విమోచనంను ఘనంగా నిర్వహించడానికి విమోచన దినోత్సవ కార్యాచరణను ప్రకటించిందన్నారు. యువమోర్చా, మహిళా మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో ఆగష్టు 30 లోపు పాఠశాల, కాలేజీ స్థాయిల్లో తెలంగాణ విమోచన దినం అంశంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో యువ మోర్చా తరపున 'రన్ ఫర్ నవభారత్' పేరిట పరుగుపందెం, సెప్టెంబర్ 10 నుంచి 15 వరకు నాడు రాజాకార్లతో పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం చేయాలని పార్టీ నిర్ణయించిందన్నారు. సెప్టెంబర్ 17న బీజేపీ తరపున ప్రతీ బూత్ స్థాయిలో జాతీయ జెండా ఆవిష్కరణను చేపట్టనున్నామని ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో వై. సతీష్, కాసాల రాజేశ్వర్ పాల్గొన్నారు.

పిల్లందరికీ మీజిల్స్ టీకా తప్పనిసరి

• ఏఎంసీ చైర్మన్ డీబీ నాగభూషణం

జోగిపేట: 9 నెలల నుంచి 15 ఏళ్ళ వయస్సులోపు పిల్లలందరికీ మీజిల్స్, రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ డీబీ నాగభూషణం పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సర్పంచ్ శంకరయ్యతో కలిసి డాకూరు ఉన్నత పాఠశాలలో టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకాను వేయడం వల్ల భవిష్యత్తులో పిల్లలెవరికీ తట్టు తదితర ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బండి కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేరి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

అనంతారంలో

గుమ్మడిదల: అనంతారం గ్రామంలో 9 నుంచి 15 సంవత్సరాల పిల్లలకు రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం సర్పంచ్ కొమ్ము కిష్టయ్య, ఉప సర్పంచ్ చిమ్ముల నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, మన్నె మహేశ్ పాల్గొన్నారు.



టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నాగభూషణం

మాధారంలో

జిన్నారం: మాధారంలో పాఠశాల విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ సురేందర్‌గౌడ్ ప్రారంభించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేశారు.

'22న స్కూల్ గేమ్స్‌కు ఎంపిక'

పుల్‌కల్: మండలంలోని సింగూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 22వ తేదీన స్కూల్ గేమ్స్‌కు క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని మండల విద్యా శాఖాధికారి బి.సంగప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో సంగప్ప మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి ఎంపిక జరుగుతుందని, ఇందులో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 10 గంటలకు సింగూరు గురుకుల పాఠశాల మైదానానికి చేరుకోవాలని సూచించారు.

జిన్నారంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక

జిన్నారం: జిన్నారంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక శిబిరాన్ని ఎంఈవో ప్రకాష్ ప్రారంభించారు. శుక్రవారం జిన్నారం ఎస్టీ గురుకుల పాఠశాల వద్ద మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారిని ఫెడరేషన్ గేమ్స్ కోసం ఎంపిక చేస్తున్నట్లు ప్రకాష్, పీడీ శ్రీనివాస్ తెలిపారు. శనివారం వరకు ఎంపికలు జరుగుతాయని వారు తెలిపారు.

'కాలుష్యాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి'

పటాన్‌చెరు: జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్న పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జయరాజ్ డిమాండ్ చేశారు. కాలుష్య నియంత్రణ అంశంపై శుక్రవారం పటాన్‌చెరు శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పరిశ్రమల నుంచి జల, వాయు కాలుష్యం పెరుగుతోందన్నారు. కాలుష్యమయంగా మారిన చెరువులు, కుంటలు, వాగులను మిషన్ కాకతీయ పథకం కింద శుద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

నేడు శని త్రయోదశి

సంగారెడ్డి రూరల్: శనిత్రయోదశి సందర్భంగా కంది మండలం ఎర్దనూర్ గ్రామ శివారులోని శనిశక్తిధామంలో శనివారం ఆలయ పీఠాధిపతి ఠాగూర్ ప్రతాప్ సింగ్ స్వామిజీ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యుడు రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

'సామూహిక దీక్షలో పాల్గొనాలి'

సంగారెడ్డి రూరల్: సెప్టెంబర్ ఒకటిన కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చినందుకు నిరసనగా ఆ రోజున ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పెట్టి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే సామూహిక దీక్షలో పాల్గొనాలని టీఎస్‌సీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీన్‌కుమార్, వర్రపసాద్ కోరారు.

అందరికీ ఆదర్శ ప్రాయుడు పాపన్నగౌడ్

• గౌడ సంఘం భవనానికి రూ.10 లక్షల నిధులిస్తాం • జయంతిని అధికారికంగా నిర్వహించేలా కృషి : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి రూరల్: గౌడ కులంలో జన్మించినా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అందరికీ ఆదర్శప్రాయుడని సంగారెడ్డి శాసనభ్యులు చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణం రాష్ట్ర వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ కుల వృత్తులను కాపాడేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, గౌడ సంఘం నిర్మాణానికి సంగారెడ్డిలో ఎక్కడైనా స్థలం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని దానికి తన వంతు సహాయ సహకారాలుగా భవనానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కల్లు సొసైటీ, టీఎఫ్టీ విషయాలపై మంత్రి పద్మారావుతో చర్చలు జరిపి గౌడ సోదరులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు జడ్పీ చైర్ పర్సన్ మురళీయాదవ్ మాట్లాడుతూ గౌడ కులస్థుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తాసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ శ్రీనివాస్, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మనోహర్‌గౌడ్, సీడీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధాబాయి మల్లాగౌడ్, పటాన్‌చెరు జడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్, నాయకులు సురేందర్‌గౌడ్, శంకర్‌గౌడ్, ప్రభుగౌడ్, రఘుగౌడ్, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆశన్నగౌడ్, రమేష్‌గౌడ్, ఆర్. వెంకటేశ్వర్లు, నర్సింలు, షకీల్, రాజేందర్‌నాయక్, జయరాజ్, మధుగౌడ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

చాయ్, బిస్కెట్‌కేనా సర్వసభ్య సమావేశం

• ఎస్సీ కార్పొరేషన్ రుణాల ప్రకటనేదీ • ఇష్టానుసారంగా దరఖాస్తుల స్వీకరణ • ఈవోపీఆర్డీపై ప్రజాప్రతినిధుల అసంతృప్తి

కొండాపూర్: ఎన్నికల సమయంలో గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి గెలిచిన ప్రజాప్రతినిధులు మూడు నెలలకోసారి జరిగే సమావేశాలకు రావకపోవడం, అధికారికంగా నిర్వహించే కార్యక్రమాలలోపాల్గొనకపోవడం విడ్డూరంగా ఉన్నదని అలాంటి వారిని ఎలా గెలిపించారో ప్రజలకే తెలియని కొంతమంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపీపీ విఠల్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం మాటల గారడితో కొనసాగింది. నాలుగేళ్లు తమ పదవీ కాలం ముగిసినా ఎన్నో సమావేశాలకు హాజరైనప్పటికీ ఏ ఒక్క సమావేశంలో ప్రస్తావించిన సమస్యలు నేటికీ పరిష్కారం కాలేవని కొండాపూర్ సర్పంచ్ రుక్మోద్దీన్ అన్నారు. రైతులకు టీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసే ఎకరాకు రూ.4వేలు ఎవరికీ వర్తిస్తుందని అనంతసాగర్ ఎంపీటీసీ ప్రకాశం సమస్య లేవనెత్తారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు కానున్న రుణాలకు సంబంధించి తమకు ఈవోపీఆర్డీ రమణ ఎలాంటి సమాచారం ఇవ్వలేదని గొల్లపల్లి ఎంపీటీసీ డెవిడ్, కోనాపూర్ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి ఈవోపీఆర్‌డీ సహకరించడం లేదని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. రూ.125కే కరెంట్ మీటర్లు ఇస్తున్నామని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. ప్రజల సమస్యలను తెలియపర్చడానికి సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధుల సమావేశం ముగియకముందే ఈవోపీఆర్డీతో సహా కొంతమంది మండల శాఖ అధికారులు వెళ్లిపోయారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే ప్రజాప్రతినిధులకు అధికారులు సమాచారం ఇవ్వాలని ఎంపీపీ విఠల్ అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో స్వప్న, ఉప తహసీల్దార్ సతీష్‌కుమార్, ఐసీడీఎస్ అధికారి రేణుకాపటేటి, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సమావేశం ముగియక ముందే అధికారులు వెళ్లిపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

‘22న క్రీడల్లో ఎంపికలు’

సంగారెడ్డి రూరల్: జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య అద్వర్యంలో మండల స్థాయి అండర్ 14, 17 విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో జట్ల ఎంపికలు ఈ నెల 22వ తేది నుంచి 23వ తేది వరకు రెండు రోజుల పాటు సంగారెడ్డిలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్టు సంగారెడ్డి మండల విద్యాధికారి వెంకటనర్సింలు గౌడ్, పీడి అశోక్, సత్యానారాయణలు ఒక సంయు క్త ప్రకటనలో తెలిపారు. అండర్- 14 విభాగానికి 1-1-2004, అండర్-17 విభాగానికి 01-01.2001లో జన్మించిన వారు అర్హులని తెలిపారు.

జిల్లా కోర్టు ఆవరణలో స్టడీసర్కిల్

సంగారెడ్డి రూరల్: న్యాయవాది పరిత్ జిల్లా కమిటీ అధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కోర్టులో శుక్రవారం స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి శాంతరాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

కొండాపూర్: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన కొండాపూర్ మండల అధ్యక్షుడిగా ప్రకాశ్, కార్యదర్శిగా సందీప్, ఉపాధ్యక్షుడిగా కె.ప్రవీణ్, లక్ష్మినారాయణ, సహాయ కార్యదర్శిగా ఎం. ప్రవీణ్‌కుమార్, పవన్ కల్యాణ్, కమిటీ సభ్యులుగా యాదగిరి, జహంగీర్, ప్రవీణ్, శ్రీను, రమేశ్, మధుకర్‌ను ఎన్నుకున్నారు.

‘విప్లవస్ఫూర్తితో ఐక్య ఉద్యమాలు’

సంగారెడ్డి రూరల్: విప్లవ స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు తెలిపారు. సంగారెడ్డిలోని కేకే భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మన కర్తవ్యం సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులు, పరిశ్రమ యాజమాన్యాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులంతా ఏకమై పోరాటాలు చేయాలని అన్నారు. కార్మికులు, ఉద్యోగులకు వేతనాలు పెంచకుండా ఎంపీ, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు పెంచారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు రూ.18వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సెమినార్‌లో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.అలాగే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐకేపీ మండల అకౌంటెంట్లు, ఆపరేటర్లు సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు మద్దతు తెలిపారు.



సెమినార్‌లో మాట్లాడుతున్న సాయిలు

‘మధ్నాహ్న’ పెండింగ్ బిల్లులు చెల్లించాలి’

సంగారెడ్డి రూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని డీఈవో కార్యాలయం ఎదుట శుక్రవారం సీఐటీయూ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు రూ.18 వేలు అమలు చేయాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ పెంచాలని, మెను చార్జీలు పెంచాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

మూడు రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామీన తపాల సేవకులు సెమ్మె నిర్వహిస్తున్నా పట్టించుకోకపోవడం శోచనియమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య అన్నారు. సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద తపాల సేవకులు నిర్వహిస్తున్న సమ్మెలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తపాల సేవకుల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట రూరల్: వీరశైవలింగాయత్ సమాజ్ ఎడ్ల బజార్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని బసవేశ్వర మందిరంలో శివపార్వతుల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతుల కల్యాణం చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణం అనంతరం మహాప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విశ్వనాథం, నాయకులు పాల్గొన్నారు.

వైకుంఠపురంలో సామూహిక వరలక్ష్మి వ్రతం

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి శివారులోని వైకుంఠపురంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రత మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్యుల సమక్ష్యంలో పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి సతీమణి పద్మినిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వ్రతంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.

‘పయనీర్స్’లో ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డిలోని పయనీర్స్ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం మీజిల్స్ రుబెల్లా టీకాలను వేశారు. వైద్య సిబ్బంది సమక్షంలో పాఠశాలలోని 683మంది చిన్నారులకు ఎంఆర్ టీకా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజారావు, సర్పంచ్ పావని, వైద్యులు రమేశ్, లావణ్య, ఆర్‌బీఎస్‌ఏ వైద్య బృందం పాల్గొన్నారు.

‘మహిళల రక్షణకు షీ టీం’

సదాశివపేట: మహిళలకు రక్షణగా షీటీం పని చేస్తుందని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీటీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ర్యాగింగ్ విష సంస్కృతి అని పేర్కొన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్‌గౌడ్, షీటీం సభ్యులు చంద్రశేఖర్, కవిత, హంసావేణి పాల్గొన్నారు.

పత్తి పంటను సందర్శించిన అధికారులు

సదాశివపేట రూరల్: ఏనికెపల్లి గ్రామ పరిధిలో శుక్రవారం వ్యవసాయ అధికారులు డాట్ శాస్త్రవేత్త శ్రీనివాస్‌రావు రైతు కలీద్‌బాబా పత్తి పంటను పరిశీలించారు. పత్తి పంట గులాబి రంగు కాండం తొలుచు పురుగుకు సంబంధించిన లింగాకర్షక బుట్టల్లో గులాబిరంగు పురుగు, తల్లి పురుగులను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురుగు యెక్క ఉధృతి ఒక్కసారి ఉంటుందన్నారు. రైతులందరూ ముందు జాగ్రతగా లీటర్ నీటిలో 5ఎం.ఎల్ వేప నూనె, లీటర్‌నీటిలో 2ఎంఎల్ క్లోరిన్‌ఫైరిఫాస్‌ను కలిపి పిచికారి చేయాలని సూచించారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

సంగారెడ్డి అర్బన్: నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) అసిస్టెంట్ డైరెక్టర్ టి.రాము ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఉచిత శిక్షణకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ రంగంలో వివిధ రకాల వృత్తి విద్యా కోర్సులో శిక్షణ పొందుటకు 19-35లోపు వయస్సు కలిగి ఉండి 5వ తరగతి ఆపై చదివిన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జీడబ్ల్యూఎస్, హౌస్‌వైరింగ్, శానిటేషన్, ప్లంబింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగులు ఈనెల 22వ తేదీలోపు సంగారెడ్డిలోని ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో న్యాక్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 9966057942, 9490866293, 9640427913 నంబర్లలను సంప్రదించాలన్నారు.

22న ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

సంగారెడ్డి అర్బన్: జిల్లా స్థాయి 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా ఈనెల 22న సుస్థిరాభివృద్ధికి, జ్ఞానాభివృద్ధికి, సాంకేతిక నూతన ఆవిష్కరణలో దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి అనే అంశంపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు డీఈవో విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.సంగారెడ్డిలోని గాంధీ సెంచ్యునరీ హైస్కూల్‌లో నిర్వహించే సదస్సుకు హాజరు కావాలన్నారు.

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్‌సువర్ణ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు.. నేనే మంత్రి
పెద్దశంకరంపేట	
లక్ష్మి	జయ జానకి నాయక

అధ్వానంగా గూడూరు రహదారి

- అవసరమున్న చోట కల్వర్టు నిర్మించాలి
- రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి
- నాగల్‌గిద్ద ప్రజల డిమాండ్



వరదనీటికి కొట్టుకు పోయిన రోడ్డు

నాగల్‌గిద్ద: మండల కేంద్రమైన నాగల్ గిద్ద నుంచి గూడూరు వరకు ఉన్న బీటీ రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ల స్వార్థం, అధికారుల అవినీతికి పదికాలాల పాటు ఉండాల్సిన రహదారులు మూడు నాలుగు సంవత్సరాలకే అధ్వానంగా మారుతున్నాయి. గూడూరు గ్రామానికి నాలుగు సంవత్సరాల క్రితం బీటీ రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డు ప్రస్తుతం కంకర తేలి అధ్వానంగా మారుతుంది. దీనికి తోడు అవసరమున్న చోట కల్వర్టు నిర్మించక పోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరద నీటితో నాగల్ గిద్ద సమీపంలో ఈ రోడ్డు కొట్టుకుపోయింది. విషయాన్ని గమనించకుండా వాహనాలు నడిపిస్తే ప్రమాదాల బారీన పడి గాయాలపాలు కావాల్సి వస్తుంది. అధికారులు, నాయకులు స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గూడురు ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులకు నిధులు విడుదల చేయాలి



గూడూరు గ్రామానికి రోడ్డు అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని అందువల్ల అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలి.

- సందీప్ రెడ్డి, గూడూరు

నారాయణఖేడ్ సర్పంచ్ సస్పెన్షన్

- ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఉప సర్పంచ్ నజీబ్‌కు బాధ్యతలు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అప్పారావుషెట్కార్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ వెంకటేశం తెలిపారు. శుక్రవారం నారాయణఖేడ్ ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఉప సర్పంచ్‌గా కొనసాగుతున్న నజీబ్‌కు కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతలను అప్పగించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఈవోపీఆర్డీ వెంకటేశం మాట్లాడుతూ నిధులు దుర్వినియోగంతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది విధులకు ఆటంకం పరిచినందుకు జిల్లా కలెక్టర్ సర్పంచ్ అప్పారావుషెట్కార్‌ను విధుల నుంచి తప్పించారన్నారు. అనంతరం ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన నజీబ్ మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అందుకు వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.

'పాడి రైతులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం'



పాల క్యాన్లను పంపిణీ చేస్తున్న ఏరియా మేనేజర్ వెంకటేశం

కల్హేర్: పాడి రైతులకు అన్నివిధాలుగా ప్రోత్సాహకాలు అందించి అధిక పాల ఉత్పత్తికి హెరిటేజ్ సంస్థ దోహద పడుతుందని మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల హెరిటేజ్ సంస్థ ఏరియా మేనేజర్ వెంకటేశం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాచేపల్లిలో పాడి రైతులకు పాల క్యాన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యధికంగా హెరిటేజ్ సంస్థకు పాలు సరఫరా చేసే రైతులకు సంస్థ అన్నివిధాలుగా అండదండలు అందజేస్తుందని అన్నారు. సబ్సిడీపై దాణా సరఫరా, గేదెల కొనుగోలుకు రుణాలు అందించడం జరుగుతుందని, ఇంకా అనేక రకాలుగా ప్రోత్సహకాలు అందిస్తూ పాడిరైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే హెరిటేజ్ లక్ష్యమని ఏరియా మేనేజర్ వెంకటేశం అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంగయ్య, అంజిరెడ్డి, హెరిటేజ్ పిట్లం మేనేజర్ సాయిలు, రైతులు పాల్గొన్నారు.

మాలధారణలతో మానసిక ప్రశాంతత

- కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహరాజ్

కల్హేర్: మాలధారణ చేయటంతో మానవుల మానసిక స్థితి ప్రశాంతంగా ఉంటుందని ఫలితంగా చేయబోయే పనులన్నీ విజయవంతం అవుతాయని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాచేపల్లి బల్కం చెల్క గిరిజన తండాలోని విశ్వమాలిని, జ్వాలా ముఖ భవానీ మాతా ఆలయంలో భవానీ దీక్ష ధారులకు ఆయన మాలధారణ చేశారు. అనంతరం ప్రవచనం చేస్తూ సమాజంలో చెడు జరుగకూడదంటే ప్రతిఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా గిరిజనుల్లో పదిసంవత్సరాల నుంచి విశేషంగా మార్పు వచిందని ప్రతి గిరిజనుడు భవానీ మాతా దీక్షలు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ఇకముందు కూడా మాలాధారణ వేసుకోవాలని ఫలితంగా ఆధ్యాత్మికంగా ప్రశాంతత పొందాలని సంగ్రాం మహరాజ్ అన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, ఎంపీఐ కిషన్‌సింగ్, శంకర్, రాములు, రూప్‌సింగ్, ఆలయ పూజారి పాల్గొన్నారు.

రీ వెరిఫికేషన్‌లో 10/10 జీపీఏ పాయింట్లు

నారాయణఖేడ్: పట్టణంలోని విజేత పాఠశాలలో చదువుకొని గత మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలకు హాజరైంది. ఈ విద్యార్థినికి సైన్స్‌లో రెండు మార్కులు తక్కువగా రావడంతో 9.8 జీపీఏను సాధించింది. దీంతో విద్యార్థిని తనకు సైన్స్‌లో మరో రెండు మార్కులు ఖచ్చితంగా వస్తాయనే నమ్మకంతో రీవెరిఫికేషన్ కోసం ధరఖాస్తు చేసుకుంది. వేరిఫికేషన్ అనంతరం విద్యార్థిని అనుకున్న విధంగా సైన్స్‌లో మరో రెండు మార్కులు వచ్చాయి. దీంతో ఆమెకు 10/10 జీపీఏ పాయింట్లు వచ్చాయని పాఠశాల హెచ్‌ఎం నాగ్‌నాథ్ సిబ్బంది శుక్రవారం తెలిపారు.

'సమస్యల పరిష్కారానికి అసహనం ఎందుకు'

నారాయణఖేడ్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరితే పాలకులకు అసహనం ఎందుకని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడుతూ ఉపఎన్నికల సమయంలో టీఆర్ఎస్ నాయకులు ప్రజలకు, విద్యార్థులకు అడ్డగోలు వాగ్దానాలు చేశారన్నారు.

టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించిన రాష్ట్ర అధికారులు



మీజిల్స్ టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర అధికారులు

నారాయణఖేడ్: తట్టు, రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర మానిటరింగ్ అధికారులు నారాయణఖేడ్‌లో పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది పట్టణంలోని పాఠశాలల్లో చిన్నారులకు టీకాలు వేస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించడం కోసం రాష్ట్ర స్థాయి మానిటరింగ్ అధికారులు జితేంద్ర, సోయబ్ లు స్థానిక క్రిష్ణవేణి పాఠశాలల్లో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తట్టు,రూబెల్లా టీకాల వల్ల విద్యార్థులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. తొమ్మిది నెలల నుంచి పది హేను సంవత్సరాల లోపు వయస్సు గల వారికి ఈ టీకాలు ఇప్పించడంతో నిమోనియాతో పాటు తట్టు అతిసారం, ఇతర ప్రాణాంతక సమస్యలు దూరం అవుతాయన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థికీ టీకాలు ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో భాస్కర్, ప్రిన్సిపాల్ ఉస్మాన్, ఇందిరాప్రియదర్శిని, శ్రీనివాస్‌రెడ్డి, వైద్య సిబ్బంది భాస్కర్, పరుశురాం, గోపి, ఉన్నారు.

కంగ్టిలో

కంగ్టి: పిల్లలకు తప్పకుండా మిజిల్స్ రూబెల్లా టీకాలు తప్పకుండా వేయించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోర్గి, నాగన్‌పల్లి, చాప్టా(బి), తుర్కవడగాం, గాజుల్ పాడ్, గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విఠల్ రెడ్డి, కమల, సంగీత, శ్రీదేవి, అదిత, రూతు సర్పంచులు సవిత బస్వరాజ్, వితాబాయి, రసరూబాయి, కల్పనామనోహర్ పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో

సిర్గాపూర్: మండలంలో ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలందరికి మీజిల్స్ రుబెల్లా టీకాల కార్యక్రమం కొనసాగుతుంది. వైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఆయా పాఠశాలల్లోని పిల్లలకు టీకాలు వేస్తున్నారు. శుక్రవారం సిర్గాపూర్, కడ్పల్, నల్లవాగు, వాసర్, గ్రామాల్లో టీకాలు వేశారు.

'ఖేడ్ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి'



పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పట్టణంలో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని పలు కాలనీలు వీధుల్లో ఆయన పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. పారిశుధ్యం సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య పారిశుధ్య సమస్యతో పాటు వీధి దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు.

అనంతరం పట్టణానికి చెందిన శాబాజ్ అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి రూ.6వేల చెక్కును అందజేశారు.

అనుమతులు లేకున్నా.. యథేచ్ఛగా రవాణా

- కంగ్టి - బీదర్ మధ్య మ్యాక్సీక్యాబ్‌ల రవాణా
- చోద్యం చూస్తున్న అధికారులు



బీదర్ రూట్లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నడుస్తున్న మ్యాక్సీక్యాబ్

కంగ్టి: జిల్లా, రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కంగ్టి నుంచి కర్ణాటక, రాష్ట్రానికి ఎలాంటి అనుమతులు లేకున్నా ప్రైవేటు మ్యాక్సీక్యాబ్‌లు జోరుగా నడుస్తున్నాయి. కంగ్టి నుంచి 50 కిలో మీటరుల దూరంలో ఉన్న బీదర్‌కు సైతం యథేచ్ఛగా ఈ మ్యాక్సీలు కొనసాగుతున్నాయి. కంగ్టి, నాగూర్(బి), నాగూర్(కె), సుంకెనాళ్, ఉజని, గ్రామాల మీదుగా బీదర్‌కు ఆర్టీసీ బస్సులు లేక పోవడంతో ప్రయాణికుల అవసరాలను ఆసరాగా చేసుకున్న మ్యాక్సీ క్యాబ్‌ల యజమానులు నిబంధనలు గాలికి వదిలి తమ దందా సాగిస్తున్నారు. ఆర్టీసీ బస్సులైనా సమయ పాలన పాటించడంలో విఫలమవుతారో ఏమోగాని ఈ రూట్లో నడిచే మ్యాక్సీక్యాబ్‌లు మాత్రం ఖచ్చితంగా సమయ పాలన పాటిస్తాయంటే అర్థం చేసుకోవచ్చు. ఆర్టీఏ అధికారుల కళ్లుగప్పి యథేశ్చగా నడుస్తున్న ఈ మ్యాక్సీల రవాణాకు బ్రేకూల్లేకుండా పోతున్నాయి. సరిహద్దుల్లో ఉన్న కంగ్టి నుంచి నాగూర్ మీదుగా బీదర్ వరకు మంచి బీటీ రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారులు బస్సులు నడపడంలో విఫలమౌతుండడంతో మ్యాక్సీక్యాబ్‌ల యాజమానుల దందా సాగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మ్యాక్సీలు గతంలో ప్రమాదాల బారీన పడిన సంఘటనలు సైతం ఉన్నాయి. కర్ణాటకలోని బీదర్ నుంచి తెలంగాణాలోని కంగ్టి ప్రాంతానికి ఈ ప్రైవేటు మ్యాక్సీలు కొనసాగాలంటే ఇక్కడి ఆర్టీఏ అధికారులు అనుమతులు తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది. కాని వీటి యజమానులు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సులను తలదన్నేలా కొనసాగిస్తున్నప్పటికీ పట్టించుకునే పాపాన పోవడం లేదు. ఇప్పటికైన ఆర్టీఏ అధికారులు మాటు వేసి అకస్మికంగా తనిఖీలు చేపట్టి మ్యాక్సీక్యాబ్‌లకు చెక్ పెట్టడానికి తోడు ఈ రూట్లో ఆర్టీసీ బస్సులు నడిపితే ప్రజలకు మేలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి వేడుకలను శుక్రవారం నారాయణఖేడ్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బడుగువర్గాల సంక్షేమం కోసం పాపన్న పోరాటాలు చేశాడన్నారు. 1,650 అగష్టు 18న వరంగల్ జిల్లాలో సామాన్య కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడకుల సభ్యుల సంక్షేమం కోసం బడుగుల సంక్షేమం కోసం పోరాటాలు చేసిన మహానీయుడన్నారు. ప్రభుత్వం సర్వాయి పాపన్నజయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రాంచంద్రాగౌడ్, సత్యాగౌడ్, బాలాగౌడ్, నర్సింహాగౌడ్, అంజాగౌడ్, రాంచంద్రాగౌడ్, భూమాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పండరి, సుభాష్‌గౌడ్, సతీష్‌గౌడ్ ఉన్నారు.

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	నేనే రాజు, నేనే మంత్రి
అనురాగ్	జయ జానకి నాయక

మురికి కూపాలుగా రోడ్లు


మూసానగర్ కాలనీలోని రోడ్డుపై చేరిన మురుగు నీరు

జహీరాబాద్: జహీరాబాద్ మండలంలోని అల్లీపూర్ గ్రామ పంచాయతీలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. అల్లీపూర్ గ్రామంలో16వార్డులు ఉండగా ప్రతి వార్డులో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యతో ప్రజలు అనునిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో 11,276 జనాభా ఉండగా, 6,000పైచిలుకు ఓటర్లున్నారు. గ్రామంలో సుమారు 3,800 నివాసగృహాలు ఉన్నాయి. పంచాయతీకి ప్రతి ఏటా పన్నుల

● అరకొర నిధులతో అవస్థలు

రూపేణా రూ. 4లక్షల ఆదాయం సమకూరుతుంది. దీంతో పాటు 14వ ఆర్థిక సంఘం నిధుల కింద ఈ ఏడాది రూ.23లక్షలు మంజూరయ్యాయి. అల్లీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో క్రిష్టియన్‌కాలనీ, మూసానగర్ కాలనీ, ఫుగట్ నగర్, దత్తగిరి కాలనీలోని కొంతభాగం ఉన్నాయి. గ్రామపంచాయతీ పరిధి పెద్దగా ఉన్నప్పటికీ చాలీచాలని నిధులు రావడంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరుగడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా కాలనీల్లో ఇరుకైన రోడ్లు, మురుగునీటితో పూడుకుపోయిన మురుగు కాలువల మూలంగా వర్షాలు పడితే ఆయా ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగునీరు రోడ్లపైకి చేరడంతో దోమలు, ఈగల వృద్ధి చెంది తాము అనారోగ్యాలకు గురవుతున్నామన్నారు. ఆయా కాలనీల్లో అంతర్గత దారులు అధ్వానంగా మారడంతో కాలినడకన వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పంచాయతీకి ప్రభుత్వపరంగా అరకొరగా నిధులు మంజూరుకావడంతో ఆ నిధులు కేవలం మురుగుకాలువల పూడికతీత, విద్యుత్ దీపాలు, బోరుమోటార్ల మరమ్మతులు, కొన్ని అత్యవసర ప్రాంతాల్లో కొంతదూరం రోడ్లు వేయడానికే సరిపోతున్నాయి. మరో కాలనీలో రోడ్లు వేయాలన్నా, ఇతరత్ర పనులను చేపట్టాలన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు తలలు బాదుకుంటున్నారు.

ప్రత్యేక నిధులు వస్తేనే పనులు



పంచాయతీకి సమకూరే అరకొర నిధులతో బోర్లు, వేతనాలు, అత్యవసర పనులకే సరిపోతున్నాయి. అంతర్గత రోడ్ల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు వస్తేనే రోడ్ల ఏర్పాటు సాధ్యమవుతుంది. ముసానగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ప్రత్యేక నిధులు వస్తేనే వాటి అభివృద్ధి సాధ్యమవుతుంది.

-వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, అల్లీపూర్

'సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో నడుద్దాం'


సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

జహీరాబాద్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని గౌడ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనివాస్ ఫంక్షన్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 367వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్నగౌడ్ ప్రజాశ్రేయస్సు కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు విఠల్‌గౌడ్, దిగ్వాల్ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ శ్రీనివాస్‌గౌడ్, తులసీదాస్‌గౌడ్, దత్తాత్రిగౌడ్, స్వామిగౌడ్, అనిల్‌గౌడ్, రాజుగౌడ్, సంతోష్‌గౌడ్, రంగయ్యగౌడ్, హన్మాగౌడ్, లక్ష్మణ్ గౌడ్, నారాయణగౌడ్, జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆర్మీ వెల్ఫేర్ ఫండ్‌కు వశిష్ట కళాశాల విరాళం

జహీరాబాద్: పట్టణంలోని వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు శుక్రవారం 5,555రూపాయలను ఆర్మీ వెల్ఫేర్ ఫండ్ పేరిట స్థానిక సిండికేట్ బ్యాంక్‌లో జమ చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను తెగించి పోరాడిన అమర జవానుల కుటుంబాల సహాయార్థం ఈ డబ్బును తమవంతుగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికుడు శ్రీనివాస్, కిష్టయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరోత్తం

జహీరాబాద్: విద్యార్థులు పట్టుదలతో చదువుకుని భవిష్యత్తులో రాణించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం అన్నారు. శుక్రవారం మండలంలోని తుంకుంట గ్రామంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తుంకుంటలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బస్వరాజ్, రోటరీ క్లబ్ సభ్యులు నేత్రయ్య, వెంకటేషం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి సన్మానం

కోహీర్: కోహీర్ ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం కోహీర్‌లో పలువురు శుక్రవారం శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆగస్టు 15వ తేదీన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్‌ఐగా ప్రశంసా పత్రం అందుకోవడంపై పలువురు ఆయనను అభినందించారు. శాంతిభద్రతలను ఎల్లప్పుడు కాపాడుతున్న ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మంచి సేవలను అందిస్తున్నారని వారు కొనియడారు. ఎస్‌ఐని సన్మానించిన వారిలో మాజీ ఎంపీపీ షౌకత్‌అలీ, ముస్లిం డెవలప్‌మెంట్ వ్యవస్థాపకుడు అత్తార్‌అహ్మద్, శ్రీనివాస్, సుధాకర్, మహీందర్ ఉన్నారు.

ఎమ్మెల్యే గీతారెడ్డిని కలిసిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సునీతాపాటిల్


ఎమ్మెల్యే గీతారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్నిస్తున్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సునీతాపాటిల్

ఝరాసంగం: ఏఐసీసీలో సౌత్ జోన్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా నియమితులైన జహీరాబాద్ ఎమ్మెల్యే జె.గీతారెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీల్‌హన్మంత్‌రావుపాటిల్, కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హన్మంత్‌రావుపాటిల్, న్యాల్‌కల్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్‌సుభాశ్ ఉన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఎల్లయ్య

ఝరాసంగం: మహిళా సంఘాల్లోని సభ్యులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని స్థానిక ఎంపీడీవో సీహెచ్ ఎల్లయ్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఇందిరాక్రాంతి పథం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమాఖ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకున్న మహిళా సంఘాల సభ్యులకు ఉపాధిహామీ పథకం కింద 12వేల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామాల్లోని హరితహారం కార్యక్రమం కింద నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. నాటిన మొక్కల చుట్టూ కంచెలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ లింకేజీ డీపీఎం యాదయ్య, ఏపీఎం బాలక్రిష్ణ, సిబ్బంది దస్తయ్య, నర్సమ్మ, మల్లేశం, యాదయ్య, సుధాకర్‌రెడ్డి, వేణు, మండల సమాఖ్య సభ్యులు, ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రాయికోడ్‌లో

రాయికోడ్: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో స్టీవెన్‌నీల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గ్రామాల్లో మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారు మరుగుదొడ్లు నిర్మించుకునేటట్లు అవగాహన కల్పించాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకుంటే ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందుతుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో నోరు తెరుచుకుని ఉన్న బోరుబావులను మూసివేయాలన్నారు. గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న బోరుబావులను గుర్తించాలన్నారు. గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యానికి సహకరించాలన్నారు. నల్లాలు, వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలన్నారు. జనన మరణ వివరాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నివేదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుభాష్, కార్యదర్శులు సంగయ్య, దుర్గయ్య, సంగయ్య స్వామి, షాదుల్లా, రాజేందర్‌పాటిల్, అనిత, ఎల్లయ్య, సంగారెడ్డి, లక్ష్మణ్ ఉన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి


పీఆర్టీయూ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన మొగులయ్య

జహీరాబాద్: ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు జరపాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రావు అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రమైన మొగుడంపల్లిలో నిర్వహించిన పీఆర్టీయూ మండల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి వారి కోరికల మేరకు ఈ ప్రక్రియను కొనసాగించాలన్నారు. అనంతరం మండల విద్యాధికారి బస్వరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం మొగుడంపల్లి మండల శాఖ పీఆర్టీయూ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొగులయ్య, ప్రధాన కార్యదర్శిగా చంద్రురాథోడ్, అసోసియేట్ అధ్యక్షుడిగా బక్తియర్‌హుస్సేన్, ఉపాధ్యక్షురాలిగా పద్మ, కార్యదర్శిగా దేవిసింగ్, మొగుడంపల్లి కాంగ్రెస్ కార్యదర్శిగా నాగరాజు, అసద్‌గంజ్ కాంప్లెక్స్ కార్యదర్శిగా విజయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్, మోజస్, మండల అధ్యక్షుడు తులసీరాంరాథోడ్, నాయకులు నర్సింలు, వరాలు, శ్రీనివాస్, విఠల్, రమేశ్, రత్నయ్య, చౌహాన్, శివరాజ్, ధర్మంసింగ్, ధర్మా, దేవిసింగ్, హన్మంత్ పాల్గొన్నారు.

'చలో శంషాబాద్‌ను విజయవంతం చేయాలి'

జహీరాబాద్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించే చలో శంషాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లేశంలు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1 తరువాత నియమితులైన ఉపాధ్యాయ, ఉద్యోగులకు సీపీఎస్ విధానం వర్తిస్తుందని, వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీపాల్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, సురేశ్ పాల్గొన్నారు.

రెండోరోజూ వ్యాక్సిన్లు

కోహీర్: మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు దిగ్వాల్, బిలాల్‌పూర్, గురుజువాడ, గొటిగార్‌పల్లి, కవేలి గ్రామాల్లోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీ కేంద్రాల్లో 9నెలల నుంచి 15సంవత్సరాల బాలబాలికలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు.

రెండో రోజైన శుక్రవారం మండలాల్లో 1,273మంది బాలబాలికలకు ఈ వ్యాక్సిన్ వేయడం జరిగిందని దిగ్వాల్ పీహెచ్‌సీ వైద్యుడు శ్రీధర్ తెలిపారు. శనివారం కోహీర్‌తో పాటు దిగ్వాల్, చింతల్‌ఘట్, వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి, పిచేరాగడి, మాచిరెడ్డిపల్లి, బడంపేట గ్రామాల్లో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు.

ఇంట్లో చోరీ

న్యాల్‌కల్: మండల పరిధిలోని హుమ్నాపూర్ గ్రామానికి చెందిన బేగరి రత్నమ్మ ఇంట్లో గురువారం రాత్రి దొంగలు చొరబడి అరతులం బంగారం, ఒక బస్తా కందులు, 2వేల రూపాయల నగదు అపహరించుకుని పోయినట్లు బాధితులు తెలిపారు.

భాషకు అందని భావం ఫొటో

ఒక ఛాయా చిత్రం కోటి భావాల కదలిక. ఒక అంశంపై వందల పేజీల్లో.. వేల అనుభూతులతో వర్ణించినా కలగని అనుభూతి ఒక ఫొటోతో ఆవిష్కరించవచ్చు. ఫొటోగ్రాఫర్‌కు ఓ మంచి దృశ్యాన్ని క్లిక్‌మన్పిచడంలో కలిగే ఆనందం మరెందులోనూ ఉండదు. అలాంటి జ్ఞాపకాలను పదిలపరిచే ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'ఫొటో మీది.. వేదిక మనది' అంటూ ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అబ్బురపరిచే, ఔరా అనిపించే ఫొటోలను చాలామంది పంపారు. వాటిలో కొన్ని మీకోసం..




పంపిన వారు : మహిమల భాస్కర్‌రెడ్డి, భారతీనగర్, సిద్దిపేట

చిన్నారిలాగానే వికసిస్తోంది ఈ పువ్వు



పంపిన వారు : శ్రీవాత్సవ తిగుళ్ల, చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా

కమ్ముకుంటున్న మబ్బుల చాటున జింక



పంపిన వారు : శ్రీపద్ తిగుళ్ల, తొమ్మిదో తరగతి, చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా

పల్లెలోని పకృతి అందం

గ్రామంలో ఒక రోజు సాయంత్రం..



పంపిన వారు : అనంతవరం సిద్దిరామప్ప, గుండారెడ్డిపల్లి గ్రామం, కోహెడ మండలం, సిద్దిపేట జిల్లా

ఆలయం సూర్య కిరణాల తోరణం




పంపిన వారు : రాజశేఖర్‌రెడ్డి, రామాయంపేట, మెదక్ జిల్లా

నాకిదే డబుల్ బెడ్‌రూం




పంపిన వారు : తాటికొండ సిద్ధు, నార్సింగి

పొంగిపొర్లుతున్న ఆనందం



పంపిన వారు : సంతోష్ కుమార్, దోసపల్లి గ్రామం, మానూర్ మండలం, సంగారెడ్డి జిల్లా

ఆకాశం.. నీరు ఏకమవుతున్నట్టుగా..




రోడ్డుకు పచ్చని పందిరి



పంపిన వారు : భార్గవ్ తిగుళ్ల, నేరెడ్‌మెట్

సంధ్యాసమయాన.. నడిసంద్రంలా




పంపిన వారు : నవీన్‌కుమార్, సిద్దిపేట

అపురూప దృశ్యాల నిత్యాన్వేషి మహేందర్




హుస్నాబాద్ మండలంలోని మడద గ్రామానికి చెందిన గుగ్గిళ్లపు మహేందర్ ఫొటోగ్రఫీలో రాణిస్తున్నాడు. జాతీయ స్థాయి ఛాయా చిత్ర పోటీల్లో బహుమతులు అందుకుంటు ప్రముఖులతో ప్రశంసలు పొందుతున్నాడు. 2011 జనవరిలో ఎకోస్ ఫొటో టూల్స్ వర్క్‌షాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫొటో వర్క్‌షాపులో పాల్గొని ప్రథమ బహుమతిని అందుకున్నాడు. 2012లో హైదరాబాద్‌లో ఎకోస్ సెకండ్ లెవెల్ ఫొటోగ్రఫీ వర్క్‌షాప్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రోత్సాహక బహుమతిని అందుకున్నారు. **- హుస్నాబాద్**

సంధ్యా సమయాన భానుడి నిష్క్రమణ



రేపటి వెలుగు కోసం నేడు మబ్బుల్లోకి వెళ్తున్న సూర్యుడు - వెల్దుర్తి

సాయంకాలం.. పట్టణ చిత్రం



పంపిన వారు : జి. చంద్రశేఖర్, జహీరాబాద్, సంగారెడ్డి జిల్లా

ఎండలోనైనా నా నీడ నా వెంటే



తమ్ముడి కోసం హేమంత్ తీసిన ఫొటో

పంపిన వారు : హేమంత్, గంధారిపల్లి గ్రామం, పాపన్నపేట మండలం, మెదక్ జిల్లా

భానుడి సాక్షిగా చెరువు ఎర్రబడింది



పంపిన వారు : శ్రీరామ్ ప్రశాంత్, గజ్వేల్, సిద్దిపేట జిల్లా


లక్ష దీపాల వెలుగు

లక్షదీపోత్సవం సందర్భంగా..




పంపిన వారు : దిడ్డి రాధాకృష్ణ, మసాయిపేట గ్రామం, వెల్దుర్తి మండలం, మెదక్ జిల్లా

ఊరిలో ఆనాటి జ్ఞాపకం



పంపిన వారు : జలీల్‌రుస్తుం, తడ్కల్ గ్రామం, కంగ్టి మండలం, సంగారెడ్డి

బతుకు చిత్రం



- కొండపాక


బతుకుదెరువు కోసం నెత్తిపై రాళ్లు.. పెట్టుకుని చంకలో పాపను పట్టుకుని వీధుల్లో తిరుగుతున్న మహిళ

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A,



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **30**
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **80**
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్


యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మె (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'ముస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు

ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in


జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........................
2. SGNI ▸..........................
3. FTLI ▸..........................
4. CPYO ▸..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........................
2. వేశంమాస ▸..........................
3. కాగారారం ▸..........................
4. వాదేయంల ▸..........................

చెప్పగలరా?



ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి


తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day

స్మైల్ ప్లీజ్







ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.

❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్



1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్



టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!!

రంగులద్దండి



క్రాస్ వర్డ్

music editing sound reports voice weather sports announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం
3. కారాగారం 4. దేవాలయం

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్మోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR CINEMAS INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR CINEMAS FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK One Mall 11.15,1.00,4.10,7.25,10.40
INOX M.P. Mall 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas FROUM MALL 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా - 10.50,4.25,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,2.00,10.20

ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25

GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

S2 CINEMAS WARANGAL - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00



శ్రీమయూరి

70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15

లక్ష్మీకళా - మూసాపేట్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ | ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్ | పవన్ ఎ/సి - నిజామాబాద్ | భువనేశ్వరి - ఐజా
రాజా డీలక్స్ - కరీంనగర్ | సాయికృష్ణ - కోదాడ | కిన్నెరసాని - ఖమ్మం
బృందావన్ - వనపర్తి | అలంకార్ - సూర్యాపేట | శ్రీనివాస - తాండూర్
మహేశ్వరి - మహబూబ్‌నగర్ | శ్రీనివాస - ఆమన్‌గల్ | SSV గణేష్ - షాద్‌నగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి | లక్ష్మీ ఎ/సి - శంకర్‌పల్లి

Contact Nos. 9391013613 / 9849051354

నేడే చూడండి



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS PVR INOX Cinepolis Cinepolis Cinepolis Cine Planet ASIAN ASIAN ASIAN ASIAN ASIAN Cinetown MULTIPLEX ASIAN ASIAN GEETHA ASIAN

Contact - 9296509333



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి

ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

6.15,9.15

నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX బంజారాహిల్స్ 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
Cinemax - అమీర్‌పేట్ 11.00,1.50,7.40
Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
- దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
MULTIPLEX BVK - ఎల్.బి.నగర్ 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30,6.30,9.30
గంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30 AM
స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | శ్రీదేవి 70 ఎ/సి - నిజామాబాద్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
సాయికృష్ణ - కరీంగనగర్ | దుర్గా కళామందిర్ - జగిత్యాల
శ్రీనివాస - మహబూబ్‌నగర్ | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
BVK MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 CINEMAS వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన
YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్	లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి	CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా	కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
షా షహెన్‌షా ఎ/సి - చింతల్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీటౌన్ ఎ/సి - మియాపూర్
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ఉషాప్రసాద్ - నిజామాబాద్
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ఎస్2 సినిమాస్ - వరంగల్
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

KFC ENTERTAINMENT

ఇబ్రహీంపూర్ పాఠశాలకు డబుల్ ధమాకా


ఇబ్రహీంపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల

- ఇటీవల రాష్ట్ర, ఇప్పుడు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు ఎంపిక
- 1న ఢిల్లీలో అవార్డుతో పాటు రూ. 50,000 ప్రదానం
- అభివృద్ధికి మంత్రి హరీశ్ ఎత్యేక చొరవ

సిద్ది పేట రూరల్: ఇటీవల రాష్ట్ర స్థాయి 'స్వచ్ఛ పురస్కార్' పొందిన ఇబ్రహీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఇప్పుడు జాతీయ స్థాయి స్వచ్ఛ పురస్కార్‌కు ఎంపికైంది. భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల అచరణనే దీనికి కారణం. 'ఇబ్రహీంపూర్' ఇప్పటికే జాతీయ అవార్డులు అందుకున్న విషయం తెలిసిందే. ఈ పాఠశాలలో విద్యార్థులు పరిశుభ్రత పాటించడంలో, నైపుణ్యం పెంపొందించుకోవడంలో ముందుంటారు. మలమూత్ర విసర్జనకు మరుగుదొడ్లనే వినియోగిస్తారు. గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలకే వెళ్తారు. గతంలో ఒకే రోజు రెండు లక్షల మొక్కలు నాటినందుకు గ్రామానికి వచ్చిన గవర్నర్ నరసింహన్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకం తీరును చూసి హర్షం వ్యక్తంచేశారు. 2016-2017 జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌ను సెప్టెంబర్ 01న ఢిల్లోలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో అందజేస్తారు. ఈ అవార్డుతో పాటు రూ. 50వేల నగదును కేంద్ర ప్రభుత్వం అందించనుంది. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్యం కార్యక్రమాల వల్ల విద్యార్థులు చైతన్యవంతులయ్యారు. ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ తమ పిల్లలు చదువుతున్న పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రతి నెలా పాఠశాలలో తల్లితండ్రుల సమావేశం నిర్వహిస్తూ పాఠశాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చిస్తుంటారు. ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో విద్యార్థులు పరిశుభ్రత పాటించడం, క్రమశిక్షణ, మొక్కల సంరక్షించడం అలవర్చుకున్నారు. మంత్రి హరీశ్‌రావు చొరవతో పాఠశాలలో మరుగుదొడ్లు, వంటగది, డైనింగ్ హాల్, నీటి సౌకర్యం కల్పించారు.

పురస్కార్ ఎంపిక విధానం

ఈ పురస్కారం కోసం దేశంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. 2016-17 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని 14 పాఠశాలలు ఎంపికయ్యాయి. అందులో ఇబ్రహీంపూర్ పాఠశాల ఒకటి.




డైనింగ్ హాల్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులు, సబ్బుతో ప్లేట్లు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు, పాఠశాల అవరణ


గడిపెద్దాపూర్‌లోని వేంకటేశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న భక్తులు

అంగరంగ వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతం

అల్లాదుర్గం: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అల్లాదుర్గం మండలంలోని గడిపెద్దాపూర్ వేంకటేశ్వర ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతంతో పాటు కూంకుమార్చన కార్యక్రమాన్ని మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకుని కలశాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ పురోహితులు నర్సింహాచారి ఆధ్వర్యంలో పూజలను నిర్వహించి మొక్కలను తీర్చుకున్నారు.


చేర్యాల పట్టణ వీధులగుండా బండ్లను ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా బండ్ల ఊరేగింపు

చేర్యాల: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం చేర్యాలలో మహంకాళీ దేవతకు బండ్ల, బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దమ్మగడ్డ కాలనీలోని మహంకాళీ, పెద్దమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారంగా రైతులు, గ్రామస్థులు బండ్లతో గ్రామంలోని ప్రధాన వీధులగుండా మహంకాళీ ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. పోతరాజు వేషధారణలో ఉన్న పంబాల పూజారి అమ్మవారికి మేకను బలిచ్చారు. నోటితో గావు పట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. డప్పుచప్పుళ్ల దరువు మధ్య యువకులతో కలిసి చిందేశారు. వర్షాలు సంమృద్ధిగా కురవాలని వేడుకున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నివేదించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.


మహంకాళి అమ్మవారికి బోనం తీసుకెళ్తున్న మహిళలు

యూనివర్సిటీ పనుల్లో వేగం పెంచాలి

- నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- కాంట్రాక్టర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ములుగు: హార్టికల్చర్ యూనివర్సిటీ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. శుక్రవారం ములుగులోని హార్టికల్చర్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పోచారం మాట్లాడుతూ భవన నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఆయనవెంట ఆర్డీవో విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, కాంట్రాక్టర్లు తదితరులున్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పోచారం


అధికారులను పనుల గురించి అడుగుతున్న మంత్రి

'పారదర్శకతను పెంపొందించేందుకే ఈ-పాస్'


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గజ్వేల్‌అర్బన్: ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించేందుకే ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో రేషన్ బియ్యం పంపిణీ, దీపం కనెక్షన్ల మంజూరుపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రేషన్ విధానంలో పారదర్శకతను పెంపొందించేందుకు ఈ-పాస్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. అంతేకాకుండా రేషన్ డీలర్లు తమ డీడీలు చెల్లించేందుకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా బయోమెట్రిక్ విధానంతో నేరుగా షాప్ నుంచే చెల్లించుకునేలా కృషి చేస్తున్నామన్నారు. 25 తేదీలోగా రేషన్ సరుకులను పంపిణీ చేయాలని ఆయన రేషన్ డీలర్లకు సూచించారు. పేదలందరికీ దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు కృషి చేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయనవెంట గజ్వేల్ తహసీల్దార్ భిక్షపతి, ఎంఎల్‌ఎస్‌పాయింట్ ఇన్‌చార్జి విజయలక్ష్మి తదితరులున్నారు.